


# గురు సాక్షాత్

## – పి.వి. నరసింహారావు

“ఆ పట్టకారు ఇట్టందియ్యిరా శివా. ఏటలాగ మైమరసిపోయి ఆలోసిత్తనవు” ఉరిమినట్టు కేకేసాడు నారాయుడు. చొక్కా కాలరు నములా పరధ్యానంగా వున్న శివుడు ఉలిక్కిపడి సామాన్ల పెట్టె వైపు నడిచాడు.

శివుడికి పదేళ్లు కూడా పూర్తి కాలేదేమో! నారాయుడి సైకిలు షాపులో పనికి కుదిరాడు. తండ్రి లేడు. తల్లి కాశమ్మ పాచిపన్లు చేస్తుంది. బ్యాంకుల్లోనూ, ఆఫీసుల్లోనూ పనిచేసే ఉద్యోగులకు లంచవరు కల్లా ఇళ్ల వద్దనుండి భోజనం క్యారేజీలను తెచ్చి అందిస్తుంది.

శివుడికి కడుపులో ఆకలి కరకరమంటూంది.

ఉదయాన్నే ఆరు గంటలకు ఆదెమ్మ చక్రాల బండి దగ్గర రెండు ఇడ్లీన్లు తిని పనిలో కెళ్తాడు. తిరిగి సాయంత్రం ఏడయితేగానీ ఇంటి ముఖం పట్టనివ్వడు 'గురువు'. పదకొండింటికి లొత్తలు పడ్డ జర్మనుసిల్వరు క్యారేజీ భోజనం తెచ్చిస్తుంది తల్లి. భోజనం అంటే అన్నం, చారు, కూర, పచ్చడి, వడియాలు, వగైరాలుండవు అందులో. అడుగున చారెడు మెతుకులు వేసి నిండా గంజి నింపి తెస్తుంది కాశమ్మ. అదుగో... అందుకోసమే వాడు ఎదురుచూపులు చూస్తున్నాడు. పేగులు గుంజుతున్నా, పనికాటంకం వస్తే ఊరుకోడు

నారాయుడు.

పొద్దంతా నారాయుడు కసుర్లతోనో, బూతులు తిడ్తూనో పనిచేయించు కొంటుంటాడు. బక్కచిక్కిన ఎద్దు చర్నాకోల తగుల్తూంటేనే కదుల్తూన్నట్టు, గదమాయింపులతోనే శివుడిలో చైతన్యం కలుగు తుంటుంది అని నారాయుడి ప్రిన్సిపుల్. అదోరకమయిన శిక్షణ, క్రమశిక్షణ అంటాడు ఆ 'గురువు'. విసుగు శ్రుతిమించి చేయి చేసుకున్నరోజున మాత్రం శివుడికి అనిపిస్తూంటుంది, ఎప్పటికైనా గురువులా తనూ ఓ వర్క్‌షాప్ పెట్టుకోవాలనీ, దానికి వాడే ఓనరుగా అధికారం చెలాయించాలనీనూ.

నారాయుడి సైకిలు షాపంటే సైకిళ్ళు, సైకిలు సామాన్లు అమ్మేషాపు కాదు. పేవ్‌మెంటుకు ఓ వారగా చెట్టుకింద ఓ డొక్కు ట్రంకుపెట్టే, మూతలేని చెక్కపెట్టే, వాటినిండా రెంచీలూ, పట్టకార్లూ, సుత్తీ, ఇనుప ముక్కలూ వగైరా చిల్లర సామాన్లు. కొమ్మలకు వేళ్లాడుతూ అరిగిపోయిన టైర్లూ, ట్యూబులూ, తుప్పపట్టిన రిమ్ములూ, ఫ్రేములూ, గాలికొట్టే పంపు, ఇదీ వర్క్‌షాపు. శివుడి కలల సామ్రాజ్యం. వాడి చిన్న మనసుకు అంతకుమించి ఊహించే వయసూ, తాహతూలేవు. అనుభూతులూ లేవు.

పదకొండున్నర దాటుతూండగా కాశమ్మ వచ్చి నెత్తిమీద క్యారేజీల తట్ట దించింది. అన్నం లోంచి తలవెంట్రుకని తీసినట్టు శివుడి క్యారేజీని తీసిపెట్టి, చెమట తుడుచుకొంటూ కూలబడింది.

ఆ తల్లితో కొడుకుమీద ఆరోపణల పర్వం మొదలెట్టాడు నారాయుడు. రోజూ జరిగే తంతే అది.

"ఒలప్పాయిడితో యేగడం శాన కష్టం గుందే. నీ మొకం జూసి కాదన్లేక గానీ యిలాటి గుంటడితో పంజేయించుకోటం నాలాటోడికి కుదర్దు."

"......"

"సెప్పితే నమ్మవుగనీ! ఒహ బీడీ తెమ్మనో, సాయి తెమ్మనో అంపుతానా, ఏ సినిమా బొమ్మలగోడ దగ్గరో, ఏ కుమ్ములాట కాడో ఒళ్లు మరిసి సూసుకుంటా నిలబడిపోతాడు. మల్ల నేనే నాపొగ్గిసి ఆన్నెతుక్కోవాల. ఇక్కడ పనేటవుద్దను కున్నావు?"

"ఏటి సెయ్యిమంతవు తమ్ముడా! ఆడి కరమ్మది గని, ఆడి నాయనే పాటేది. పొద్దుగూడే యేలకి ఆడుతెచ్చే రొండ్రూపాయల డబ్బుల్తోటె యాదో ఒహ కరుసు ఒడ్డెక్కుతాదీ, ఆడికీ నీ సేతుల్తోటి పని నప్పినట్టుంటాదీ అని ఆశ పడ్తన్నాను. తండ్రిలేని పచ్చి! ఇహ నీ దయ" కొడుకు వైపు జాలిగా చూస్తూ దైన్యంగా అంది కాశమ్మ.

సైకిలు చక్రానికి ఎగిరెగిరి గాలి కొడ్తున్నాడు శివుడు. వాడు ఎగుర్తోన్నప్పుడల్లా బొత్తాముల్లేని చొక్కా వెనక రెక్కలా ఎగుర్తోంది. డొక్క వెన్నునంటుకుని ప్రక్కటె ముకలు ఉబుకు తున్నాయి.

కాశమ్మ గొంతులో ధ్వనించినజీరకు నారాయుడు మాటల్లో కాఠిన్యం తగ్గించుకుని అనునయంగా అన్నాడు.

"అది గందికే మరి నేనూ బాదపడ్తున్నాను. కేకలెత్తుంటాను. శిన్నమూ శిటికే దెబ్బలూ తగిలిత్తుంటాను. మరి నువ్వేటనుకోకు. ఆడికి యిలా టప్పడే నయానో బయానో దార్లో ఎట్టు కోకపోతే తిన్నగరాదు. రేప్పొద్దున్న ఆడు పెయోజకుడై నాయంతటోడైతే నీకే కాదు నాకూ సంబరమే. ఓస్... ఎవ్డ్రీ పోర్మేన? అంటే సలాని నారాయుడిగాడి శినువుడే గాడా అని పదిమంది సెప్పకొంటే అది సాలదా నాకు!"

*"బుద్ధి చెప్పవాడు గ్రుద్దితే నేమయా?" అన్నాడు వేమన్న. "చాకి కోకలుతికి చికాకు పడ జేసి, మైలదీసి లెస్స మడిచి నట్టు" గురువు శిష్యుణ్ణి జ్ఞాన వంతుణ్ణి చేస్తాడని కూడా ఆయనే అన్నాడు. అయితే, గురు శిక్ష(ణ) ఒక్కటే శిష్యుణ్ణి బాగు చేయలేదు. గురువు తనకు దండన ఇవ్వడమే కాక, అవసరమైతే తనను అండన చేర్చు కుంటాడనుకున్నప్పుడే... శిష్యుడు, 'గరుసాక్షాత్...' అనుకో గలిగేది.*

అప్పడే కొడుకు ఎదిగి పోయినట్టు కాశమ్మ కళ్లలో కలలు కాంతుల్ని నింపేశాయి.

బీడీ వెలిగించుకుని టీ కొట్టు వైపు వెళ్లిపోయాడు నారాయుడు.

శివుడు క్యారేజీ మూతతీసి చూసుకొన్నాడు. ఆనవాయితీకి భిన్నంగా అందులో విశేషమేమీ వుండదని వాడికీ తెలుసు. అయినా వాడికది అలవాటు.

ప్రక్కన తట్టలోని తళతళలాడే స్టీలు క్యారేజీల కేసి ఆశగా ఆబగా చూస్తుంటాడు. వాటిలోని రుచీ, వాసనా, కనీసం పేరుకూడా తెలీని అనేక రకాల కూరలూ వాడి ఆకల్ని రెచ్చగొడ్తుంటాయి.

ఇదివరలో ఓసారి గారంగా మారంచేస్తూ తల్లి నడిగాడు అందులోంచి ఏమయినా కొద్దిగా తీసి పెట్టవే అంటూ. అంతే! వీపు చిట్లగొట్టి...

"ఏ... దొంగ సచ్చినోడా! తప్పుడు బుద్ధులు నేర్చినావంటె శరమం ఒలిసేత్తాను. జాగర్త! నా మీన ఆళ్లకుండే గౌర్నం, ఇసోసం ఏటయి పోవాల! కూళ్ల మన్ను పడదా!" అంటూ చీదరించు కొంది. అక్కడితో వాడికి ఆశ చచ్చిపోయినా ఆ ఊహ మాత్రం వదల్లేదు. గంజి మెతుకుల్లోనే అన్ని రుచులూ అనుభవించడం నేర్చుకున్నాడు. ఎప్పడైనా 'ఉషారు' పుట్టి గురువు ఓ పావలా ఇస్తే తాలింపు శనగలు తెచ్చుకుని విందు భోజనం కానిస్తాడా రోజు.

కాశమ్మ తట్ట పట్టుకుని వెళ్లిపోయింది.

శివుడు క్యారేజీ ఖాళీ చేసాడు. పేగుల్లో సందడి సద్దుమణిగింది.

గురువింకా షాపు చేరలేదు. చేయడానికే పనీ కనపళ్లేదు శివుడికి. ఇందాక క్లీన్ చేసి, గాలి కొట్టిన కొత్త సైకిలు నిగనిగలాడుతూ, ముచ్చట గొలుపుతూ వాడి నాకర్షించింది. వాడిలోని బాల్య చాపల్యం పొలపొంగింది.

సైకిల్ డైనమో ఆన్ చేసి చక్రం తిప్పతూ వెలుగుతోన్న రంగు బల్బుల వంక అబ్బురంగా చూస్తూ ఆనందిస్తున్నాడు. ఆ అనుభూతితో వాడు దాదాపు ఇహాన్ని మరిచిపోయి, గుడ్లురు ముతూ వస్తోన్న ఆ సైకిలు సొంతదారుని కూడా గమనించలేకపోయాడు.

హఠాత్తుగా వెన్ను నిలువునా చీలినట్టయి, ఆర్తనాదం చేస్తూ వెనక్కు విరుచుకుపడ్డాడు.

ఎదురుగా...

రౌద్రాకారంతో సైకిలు ఆసామీ! అతని రెండు చేతులూ శివుడి చెక్కిళ్లని వాయిగొడ్తున్నాయి.

పాన్‌షాపు దగ్గర బీడీ దమ్ము లాగుతున్న నారాయుడు పరుగెత్తుకొచ్చి అడ్డుకునే దాకా అతను శివుణ్ని అందిన చోటల్లా కొట్టసాగాడు.

శివుడు బిక్కచచ్చి, ఏడవడానిక్కూడా ధైర్యం చాలక ఓ మూల చేరి వెక్కుతున్నాడు. ఆ హఠాత్ పరిణామం ఎందుకు జరిగిందో వాడి కింకా తట్టలేదు.

వాడు చేసిన దారుణమైన నేరాన్ని నారా యుడికి ఫిర్యాదు చేస్తూ "సైకిల్ క్లీన్‌చేసి, గాలి కొట్టమంటే ఆటలాడ్తున్నాడు లంజకొడుకు. బల్బులు, లైటు పాడైతే ఈడి బాబిస్తాడా! అడ్డు కున్నావుగాని మళ్లీ ఎవడి సైకిలు మీదయినా అనవసరంగా చెయ్యెయ్యకుండా తోలొలిసేద్దును గాడ్డి కొడుక్కి"

అంటూ కోపం తీరక చెయ్యి ఎత్తి శివుడి వైపు కదిలాడు అతను.

శివుడికి విక్కారు తడిచిపోయింది. ఈ రోజు గురువు చేతిలో కూడా ఒల్లు చీలిపోవడం ఖాయం అని నిర్ధారించుకుని చెమట్లు పట్టిపోతున్నాడు.

రొప్పుతూ శివుడిపైకి వెళ్తున్న ఆ ఆసామిని రెక్క పట్టి లాగుతూ నారాయుడు...

"అయితిప్పుడేటయిందండీ! నీ సైకిలు పూచీ దారున్నేను. బండి నా సాపులో నెట్టి నాకప్పజెప్పినవు గనక ఆటి మంచి శెడ్డలు సూసే భాద్దెత వాది. బలుపులే పోనీ, బండే పోనీ ఆటికి జవాబ్దారీ నేను.

ఆడు పని కుర్రోడు. రెండ్రూపాయిల కూలికి పొద్దల్ల పంజేసేటోడు. పనోడు అనైన సూడకుండ అంతలావు దెబ్బలు గొడ్డుని బాదినట్టు బాదినవ్. నీ కేటి అక్కుంది ఆడి మీన సెయ్యెయ్యటానికి! ఆ!!

ఆడు నా మనిసి. ఆడేదైనా తప్పు జేత్తే నాకు పికర్ జెయ్యాల. ఫిర్యాదు జెయ్యాల. నీకు జరిగిన నష్టమో కష్టమో నా వల్ల రాబట్టుకోవాల" అంటూ మార్దవంగానే అయినా స్పష్టంగా గదమాయించేసరికి అతను కాస్త చప్ప బడ్డాడు. కొద్దిసేపు ఇరువురి మధ్య వాగ్వివాదం నడిచింది. చివరికి ఆ వ్యక్తి ఉక్రోషం పట్టలేక "పని కుర్రోడని నాకు సుద్దులు జెప్తున్నవు. నువు బాదటంలే వాణ్ని" అంటూ దబాయింపు మొదలెట్టాడు.

నారాయుడికి నసాళానికి అంటింది.

"ఎల్లెల్లెహ్... నువ్వడిగేదేటి నన్ను? సీరేసినా సావగొట్టినా నేనాడి గురువుని. నాకా అక్కుంది, అరుగుతుంది. ఇజ్జ నేరపటానికి, బరువు భాద్దెతలు సెప్పటానికీ ఆడి తల్లి నా సేతలెట్టిందాణ్ని. ఆడు గాలి పట్టేకండ ఆడంత ఆడు బతికేలాగ పనిమంతుణ్ని సెయ్యటం నా దరమం. అది నా భాద్దెత. కీనింగ్ కీ, పంచిరుకీ మూడ్రూపాయలిచ్చేసి నీ దారిన్నువెల్లు. అదిక పెసంగం సెయ్యకు మరి..."

హేతుబద్ధమయిన నారాయడి వాదనలోని వాస్తవాల్ని అతి కష్టంగా ఆకళింపు చేసుకుంటూ, డబ్బులు ఇచ్చి వెళ్లిపోయాడా వ్యక్తి ముఖం గంటు పెట్టుకుని.

శివుడికి అంతా అగమ్యంగా వుంది. వాడి లోలోపల ఏవో భావాలు చిన్ని మనసులో సంఘర్షిస్తున్నాయి. వాటికో రూపం ఇవ్వటానికి వాడు ప్రయత్నిస్తున్నాడు. ఏదేమైనా నారాయుడి మాటల్లోని వేడీ, వాడీ వాడికర్థం కాకపోయినా గురువు తన పక్షానే నిలబడినాడని మాత్రం వాడు గ్రహించాడు. వాడి కళ్ల నుండి నీళ్లు కట్టలు తెంచుకున్నాయి.

# ఆనీబెసెంటు జ్ఞాపకాలు

అఖిల భారత కాంగ్రెస్ మహా నాయకురాలు డాక్టర్ ఆనీబిసెంట్ 1847వ సంవత్సరం అక్టోబర్ 1న లండన్‌లో జన్మించింది. ఆమె దివ్య జ్ఞాన సమాజ సభ్యులకు అతి ముఖ్యురాలు. ఆనాడు సమాజ సభ్యుడు పరమ పవిత్ర దినంగా భావిస్తారు.

1947 అక్టోబరు 1న ఆమె శత జయంతి జరిగింది. ఆ ఏడాది అంతా దేశంలో ఉత్సవాలు జరిపారు.

ఆమె పుట్టింటి పేరు ఆనీఉడ్.

డాక్టర్ బెసెంట్ 1917లో కాంగ్రెస్ పీఠం అధిష్ఠించారు.

కలకత్తా నగరంలో పదహారు అశ్వముల శకటముపై మహారాణి వలె ఊరేగించారు.

ఆమె చమత్కారి.

ఆనీబెసెంట్ ఒకసారి ఐరోపాలో సంచారం చేస్తున్నది. పారిస్‌లో ఉపన్యాసం ఇచ్చింది. తర్వాత లండన్ ఉపన్యాసం రెండు. ఉపన్యాసాలకు శీర్షిక ఒకటే. ఆమె సంక్షిప్త లేఖకుడు శీర్షిక ఒకటే కదా రెండవ ఉపన్యాసం వ్రాయనలేనే అని అడిగాడు. అక్కర్లేదని జవాబు చెప్పింది. తర్వాత వేదికపైకి నెడుతూ శీర్షిక ఒకటైనా అంశం వేరు అని విషయము మార్చి చెప్తానన్నది చిరునవ్వు విసురుతూ. ఆ ఉపన్యాసం వ్రాసుకున్న లేఖకుడు ఇదొక ముఖ్యమైన ప్రసంగమని చెప్పాడు. ఆమె వాక్చాతుర్యమునకు ఆమె స్నేహితులు




ఆశ్చర్యపోయేవారు.

వినోదం కోసం అడయార్‌లో జరుగుతున్న ఒక సంగీత సభకు ఆమె వెళ్ళారు.

సభలో ఒకడు తన జ్ఞాపక శక్తిని సభికులకు చెప్పి మన్నన పొందాలని ఒక పెద్ద నాటక పద్యం బట్టీపెట్టి చదివాడు. బెసెంటు అమ్మ అంతకన్నా పెద్ద పద్యం ఒకటి చదివి అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఒక సభ్యుడు మీకింత జ్ఞాపకశక్తి వుండుట గొప్ప విషయమే అన్నాడు.

ఆమె వెంటనే "అది కాదు. నేను మర్చిపోయిన చోట నా స్వంత వాక్యాలు చేర్చాను" అన్నారు. (ఇది ఆమె 80వ ఏట జరిగింది)

— ఎం. ఎస్. ఎం.




తన కోసం తగవుని మీదేసుకునేవాడు, తన మంచిచెడ్డలు పట్టించుకునేవాడు తనవాడంటూ ఒక డున్నాడన్న ఆత్మ విశ్వాసం, ధైర్యం అనుభూతమై వాడి హృదయం ఉప్పొంగింది. నారాయుడు దండించే గురువే కాదు దన్ను నిలిచే స్నేహితుడూ, అండనిచ్చే ఆప్తుడూ అని వాడికి తొలిసారిగా స్ఫురించింది.

ఆపళానే వెళ్లి రెండు చేతులా నారాయడి నడుముకు చుట్టుకుపోయాడు శివుడు. వాడి బుగ్గల మీది తడి, ఆచ్ఛాదన లేని పొట్ట దగ్గర చల్లగా తగులుతుంటే ఆప్యాయంగా వాడి తలని మూర్కొన్నాడు నారాయుడు. రోజూ తనను కసర్తూ, తిడుతూ వుండే నారాయుడు కాక కొత్త నారాయుడు కనిపిస్తున్నాడప్పుడు శివుడి కళ్లకు. వాడి కళ్లలో పొంగిన నీళ్లు నారాయుడి పాత బొమ్మను కడిగి వేశాయి.